సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : వైద్య శాఖ అధికారులు విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సూచించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లో వైద్య శాఖ ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్యాధికారులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలన్నారు. గూడూరు, గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు 30 పడకల వైద్యశాలలుగా ఉన్నాయని, వాటిలో వైద్య సౌకర్యాలు, డాక్టర్ల వివరాలు అడిగి తెలుకున్నారు. జిల్లాలో 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 173 సబ్ సెంటర్లు, 139 హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు ఉన్నాయని డీఎంహెచ్‌వో అంబరీష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దవాఖాన సమన్వయ అధికారి శ్రీనివాస్ రావు, వైద్య విధాన పరిషత్ పర్యవేక్షకుడు డాక్టర్ వెంకట్రాములు, జిల్లా వైద్యులు పాల్గొన్నారు.

నాణ్యమైన బోధన అందించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని పాఠశాల ప్రత్యేకాధికారి డీసీఎస్ శర్మ అన్నారు. మంగళవారం ఆయన జమాండ్లపల్లి శివారులోని ముత్యాలమ్మ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రణాళిక ప్రకారం సిలబస్‌ను పూర్తి చేసి, విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. అనంతరం పాఠశాల డైనింగ్ హాల్, విద్యార్థుల మెనూ చార్ట్, రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, హీరా సింగ్, అనురాధ, రమణ, హరినాథ్ భద్రూలాల్, పాపయ్య పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

నెల్లికుదురు, జనవరి 9 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12 నుంచి 6వ తరగతి నుంచి టెన్త్ వరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష 6వ తరగతి విద్యార్థులకు మార్చి 7న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, 7 నుంచి 10వ తరగతి వారికి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 వరకు ఉంటుందన్నారు. 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని మానుకోట వర్కింగ్ జర్నలిస్ట్‌ల ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్డుల జారీలో జరిగిన అవకతవకలను వెంటనే సవరించాలన్నారు. రెండేళ్లుగా ప్రధాన మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వారికి సైతం కార్డులు పెండింగ్‌లో ఉన్నాయని, దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్నే సుమన్, జంపాల చక్రధర్, మహేశ్, రామచంద్రు, శ్రీధర్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

డోర్నకల్, జనవరి 9 : పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ యూనియన్ సెక్రటరీ బషీర్ అలీ అన్నారు. మంగళవారం డోర్నకల్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాంజీ, ట్రెజరర్ కే రాజు, వైస్ చైర్మన్ సైదేశ్వర్, సంపపాల రామకృష్ణ, పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం చోరీ

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్రవాహనాన్ని దొంగిలించిన ఘటన పట్టణం కేంద్రంలో సోమవారం జరిగింది. బాధితుడి కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన ప్రభాకర్ నెహ్రూ సెంటర్‌లోని శ్రీసాయి సెల్ వరల్డ్ ఎదుట సోమవారం రాత్రి బైక్ పెట్టాడు. ఉదయం బండి కనిపించకపోవడంతో పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు.

అధైర్యపడొద్దు..

- పార్టీ శ్రేణులకు నిత్యం అందుబాటులో ఉంటా..
- రూ. 300కోట్ల అభివృద్ధి పనులు కొనసాగించండి..
- హామీల అమలుకు కాంగ్రెస్ చిత్తశుద్ధితో కృషి చేయాలి
- డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ, జనవరి 9 : ఎన్నికల్లో గెలుపోటములు సహజమని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలో జరిగిన నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నవీన్‌రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ.. ప్రజలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవ చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవద్దని, తాను అండగా ఉంటానన్నారు. నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తానని భరోసానిచ్చారు. డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ, దంతాలపల్లి, డోర్నకల్ ఆకేరు వాగుపై రూ.50 కోట్లతో హై లెవల్ బ్రిడ్జి పనులు, మరిపెడలో రూ.36 కోట్లతో వంద పడకల దవాఖాన, మండల కేంద్రాలకు పీహెచ్‌సీల మంజూరు, సొంత భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఎలాంటి రాజకీయ విభేదాలకు తావులేకుండా పనులు పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన పాలన అందించాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలు, రైతులు, మహిళలకిచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో మేలు చేశాయని, వాటిని అలాగే కొనసాగించాలని కోరారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో రోడ్డెక్కి ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేసేందుకు వెనకాడేది లేదన్నారు.

కేసీఆర్ పాలన దేశానికి దిక్సూచి : నూకల నరేశ్‌రెడ్డి

పదేళ్ల పాటు కేసీఆర్ కొనసాగించిన సుభిక్షమైన పాలన దేశానికి దిక్సూచిగా నిలిచిందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సాగునీళ్ల గోస, కరెంట్ కోతలతో రైతులు సాగును వదిలి పట్టణాలకు వలస వెళ్లి ఇబ్బందిపడ్డారని అన్నారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం పండుగలా మారిందన్నారు. మహారాష్ట్ర, ఒడిశా, బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి కూలీలు ఇక్కడికి వలస వచ్చి ఉపాధి పొందుతున్నట్లు తెలిపారు. కేసీఆర్ పాలనలోనే బంగారు తెలంగాణకు బాటలు పడ్డాయన్నారు. కాంగ్రెస్ పాలకులు హామీ ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ గుగులోత్ అరుణా రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీంద్రనాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పానుగోత్ రాంలాల్, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, వైస్ ఎంపీపీ అశోక్‌రెడ్డి, మైదం దేవేందర్, సలుగు వెంకన్న, డీ ముఖేశ్, చిర్రబోయిన ప్రభాకర్, గంధసిరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

సావిత్రీబాయి ఫూలేను ఆదర్శంగా తీసుకోవాలి

ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న బాంసెఫ్ సభ్యులు

కేసముద్రం, జనవరి 9 : సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని బాంసేఫ్ జాతీయ నాయకుడు భీమ్లానాయక్ అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని టీటీడబ్ల్యూఆర్ఎస్, పూలే గిరిజన పాఠశాలలో ఉపాధ్యాయినులను సన్మానించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమ్లానాయక్ మాట్లాడుతూ.. మహిళలకు విద్యను నిరాకరించిన సమయంలో పూలే పాఠశాలలను నెలకొల్పి విద్యనందించారన్నారు. విద్యార్థినులు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్స్ స్వప్న, శోభారాణి, ఉపాధ్యాయులు భయ్య హేమలత, బాంసేఫ్ సభ్యులు భూక్యా వీరన్న, సదానందం, రామయ్య, వెంకన్న, సురేశ్‌నాయక్, గోవర్ధన్, హైమద్ పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ కమిటీ ఎన్నిక

తొర్రూరు, జనవరి 9: తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం తొర్రూరు డివిజన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు ధర్మారపు పవన్‌కుమార్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో అంబేద్కర్ యువజన సంఘం తొర్రూరు మండల అధ్యక్షుడు రాయిశెట్టి రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డివిజన్ నూతన అధ్యక్షుడిగా మంద గణేశ్, ఉపాధ్యక్షుడిగా ఎల్పుకొండ రాంబాబు, కార్యదర్శులుగా గూడెల్లి మధు, మంగళపల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా గిద్దె వినయ్, కోశాధికారిగా మంద అజయ్, తొర్రూరు మండల ప్రధాన కార్యదర్శిగా బచ్చల వంశీ, మండల కోశాధికారిగా పవన్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం దంతాలపల్లి మండల కార్యదర్శి మిడతపల్లి సురేశ్, బలుగుల ఉపేందర్, సుంచు మురళి, ధర్మారపు మధు, తొర్రూరు మండల ఉపాధ్యక్షుడు బండ కిరణ్, తండ సురేశ్ పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్

నెల్లికుదురు, జనవరి 9 : నాయీ బ్రాహ్మణులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ కోరారు. నెల్లికుదురు నాయీ బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్(నోపా) మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం స్థానిక అమూల్య గార్డెన్‌లో ఆవిష్కరించారు. వై కృష్ణప్రసాద్, కుమ్మరికుంట్ల మానేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నరేందర్ మాట్లాడుతూ.. నాయీ బ్రాహ్మణులు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దేవాలయాల్లో పని చేసే మంగళి వారిని నాల్గోవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, 57 ఏళ్లు నిండిన వారికి పెన్షన్‌ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నోపా రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు మురళి, సతీశ్, సాయి, తూముల శ్రీనివాస్, సదానందం, శ్రీనివాస్, సామ్రాజ్యం, ఎడ్ల కొమురయ్య, రమణయ్య, ముతాల్య లక్ష్మణ్, టీ శ్రీనివాస్, కొలిపాక మల్లయ్య,లింగంపల్లి దయానంద్, మస్కపురి జెన్నయ్య, రమేశ్, నాగబెల్లి కృష్ణ, ఉపేందర్, ఎడ్ల రమేశ్ పాల్గొన్నారు.

ఉప్పలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

బాధితులకు పరామర్శ

చిన్నగూడూరు, జనవరి 9: మండలంలోని విస్సంపల్లి గ్రామానికి చెందిన కొమ్ము ఉప్పలయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు మంగళవారం ఉప్పలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మక్క వెంకన్న, బొమ్మ వెంకన్న, శరత్, మధు ఉన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

దంతాలపల్లి, జనవరి 9: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై రమేశ్ బాబు తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. నర్సింహులపేట మండలం కొమ్ములవంచ శివారు ఆకేరు వాగు నుంచి దంతాలపల్లికి ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి మైనింగ్ అధికారులకు అప్పగించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజు, మధు, వెంకటయ్య పాల్గొన్నారు.

విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ముదిరాజ్ కులస్తులకు విద్య, ఉద్యోగాల్లో సముచిత స్థానం కల్పించాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ కోరారు. మంగళవారం పట్టణంలోని జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. దుండి శ్రీనివాస్, కేవీ రమణ, అశోక్, పరమేశ్వర్, మురళి, యాకన్న పాల్గొన్నారు.

ఇంటింటికీ రామయ్య అక్షింతలు..

బయ్యారం : అక్షింతలు పంపిణీ చేస్తున్న మహిళలు

బయ్యారం, జనవరి 9: శ్రీరాముల వారి అక్షింతల పంపిణీ కార్యక్రమం మండలంలో ముమ్మరంగా సాగుతున్నది. మంగళవారం మండలంలోని కొత్తపేటలో అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక రామాలయంలో పూజల అనంతరం భక్తులు పెద్ద ఎత్తున అంక్షితలతో ఉన్న కలశాలను పురవీధుల్లో ఊరేగిస్తూ ఇంటింటికీ అందజేశారు.అదేవిధంగా బయ్యారంలో కూడా ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్/కొత్తగూడ : అయోధ్య అక్షింతలు, రామ జన్మభూమి మందిరం ఫొటోలను మంగళవారం రామ భక్తులు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారక, కాలా యశోధర్‌జైన్, చంటి, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే కొత్తగూడ మండల కేంద్రంలో శ్రీరాముల వారి అక్షింతలను రామభక్తులు గడపగడపకూ తిరిగి పంపిణీ చేశారు.

పెద్దవంగరలో క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వరబాబు

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

పెద్దవంగర, జనవరి 9 : క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతోపాటు స్నేహభావం పెంపొందుతుందని తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వరబాబు అన్నారు. మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయిలో క్రీడలను ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. యువత ఆదర్శంగా ఉంటూ సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహిస్తే ఉన్నత స్థాయిలో రాణించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేశ్, నాయకులు నిరంజన్‌రెడ్డి, మురళీగౌడ్, శ్రీనివాస్, సీతారాంనాయక్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

కురవి ఆలయ చైర్మన్ పదవి లంబాడాలకే ఇవ్వాలి

కురవి, జనవరి 9: కురవి ఆలయ చైర్మన్ పదవిని లంబాడాలకే ఇవ్వాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న కోరారు. మంగళవారం కురవి ఆలయ సత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కువ మంది బంజారాలు ఆరాధించే దైవం కురవి భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి అని,70 శాతం లంబాడా బిడ్డలే కొలిచి పూజలు చేస్తారని అన్నారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ నందులాల్ నాయక్, నగేశ్ నాయక్, సేవ్యానాయక్, రాందాస్ నాయక్ పాల్గొన్నారు.

ఒకరి అదృశ్యం

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన పట్టణ శివారులో జరిగింది. టౌన్ ఎస్సై శివ కథనం ప్రకారం.. పట్టణంలోని బైపాస్ రోడ్డులో నివాసముంటున్న వడియాల సంతోష్ కిరాణాం షాప్ నడుపుతూ జీవిస్తున్నాడు. ఈ నెల 4న తెల్లవారు జామున నుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో ఆరా తీసినా సమాచారం దొరకలేదు. భార్య శోభారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

31 వరకు అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ప్రవేశాలు

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం ఈ నెల 31 వరకు అడ్మిషన్లు పొందొచ్చని మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు, కో ఆర్డినేటర్ మల్లేశం తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 7382929705 సెల్‌ఫోన్ నంబర్‌లో సంప్రదించాలన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కును అందిస్తున్న తపాలా అధికారులు

ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలి

ఇనుగుర్తి, జనవరి 9 : తపాలా శాఖ అందిస్తున్న ప్రమాద బీమాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టు ఆఫీసర్ ఎస్వీఎల్ఎన్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో ఇనుగుర్తి బీపీఎం సలీం పాషా ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇనుగుర్తిలో దేవులపల్లి సుధాకర్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఆయన కుటుంబానికి రూ.10లక్షల చెక్కును తపాలా శాఖ అధికారులు అందజేశారు. ఎస్వీఎల్ఎన్ రావు మాట్లాడుతూ.. రూ.399తో రూ.10లక్షల ప్రమాద బీమా పొందవచ్చన్నారు. ఎమ్మార్వో సూర్యనారాయణ, సర్పంచ్ రామ్మూర్తి, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్ రమేశ్, మహబూబాబాద్ మేనేజర్ సంపత్, అసిస్టెంట్ మేనేజర్ సునీత, బీపీఎం సుధాకర్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

కేసముద్రం, జనవరి 9: ఉపాధ్యాయుడు స్వేచ్ఛగా, విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు మండలాలకు సంబంధించిన హిందీ సబ్జెక్టు కాంప్లెక్స్ సమావేశం కల్వల ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు హిందీ సబ్జెక్ట్‌ను చక్కని ప్రమాణాలతో బోధించాలని, ఉపాధ్యాయులు ఎలాంటి ఒత్తిడి గురికావొద్దని సూచించారు. ఈ సమావేశంలో హెచ్ఎంలు బండారు నరేందర్, అబ్దుల్ నబీ, రవి, హిందీ పండిట్లు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

కేసముద్రం, జనవరి 9: మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్ఎం రమాదేవి మాట్లాడుతూ.. ముగ్గుల పోటీలు సంస్కృతీ సంప్రదాయాలను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గనె యాదగిరి పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

గంగారం, జనవరి 9 : విద్యార్థులు ప్రణాళికతో చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఏసీఎంవో వీరూలాల్ సూచించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెన్త్‌లో ఉత్తీర్ణత పెంపు కోసం ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం యాకలక్ష్మి, డిప్యూటీ వార్డెన్ శాంత, ఉపాధ్యాయులు స్వరూప, కవిత, నాగేశ్వరావు, సుధాకర్, రమేశ్, రంజిత్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలకు నవ్య

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 : నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'మై భారత్- వికాస్ భారత్' అనే అంశంపై ఉపన్యాస పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎంపికైంది. జిల్లాలో అన్ని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బీజెడ్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని బీ నవ్య ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బీ వెంకటేశ్వర్లు తెలిపారు.

సేవా కార్యక్రమాలకు చేయూతనివ్వాలి

తొర్రూరు, జనవరి 9: సేవా కార్యక్రమాలకు స్థానికులు చేయూతనందించాలని పీఏసీఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి కోరారు. శివయాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పల్లకొండ రజిత జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో రజిత ఆధ్వర్యంలో అనాథ ముస్లిం విద్యార్థులకు దుప్పట్లు, నోటు పుస్తకాలు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. నాయకులు ఏ నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, శివయాద్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు జలకం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నడిగడ్డ శ్రీశాంత్, కోశాధికారి స్వప్న, ఉపాధ్యక్షుడు మల్లయ్య, ప్రతినిధులు యాకమ్మ పాల్గొన్నారు.

ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలి

జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు

బయ్యారం, జనవరి 9: ప్రజాపాలనలో తీసుకున్న ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు సూచించారు. మంగళవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా బిందు మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే ఆన్‌లైన్ ప్రక్రియ సక్రమంగా జరగాలని, దరఖాస్తుదారుడి పూర్తి వివరాలు ఆన్‌లైన్ చేయాలన్నారు. ఆరు గ్యారెంటీల కోసం ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారని, అర్హులందరికీ దక్కేలా అధికారులు పారదర్శకంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్మాన్యుయేల్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

తప్పులు లేకుండా ఆన్‌లైన్ చేయాలి

నర్సింహులపేట/నెల్లికుదురు/పెద్దవంగర : ప్రజాపాలన దరఖాస్తులను తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తొర్రూరు ఆర్డీవో నర్సింగరావు సూచించారు. మంగళవారం ఆయన నర్సింహులపేట, నెల్లికుదురు, పెద్దవంగర మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఎంత మంది ఆపరేటర్లను ఏర్పాటు చేశారు? ఎన్ని దరఖాస్తులు ఆన్‌లైన్ చేయాల్సి ఉంది., ఇప్పటి వరకు ఎంత మేరకు పూర్తయ్యాయి..? అనే సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. నర్సింహులపేట మండలంలో 8,842 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 4,420 ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. నర్సింహులపేటలో తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో భారతి, ఎంపీవో సోంలాల్, నెల్లికుదురులో తహసీల్దార్ రాజు, ఎంపీడీవో శేషాద్రి, పెద్దవంగరలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, తహసీల్దార్ మహేందర్, ఎంపీవో సత్యనారాయణ, ఆర్ఐ లష్కర్, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బయ్యారం : ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న బిందు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★మీ ఇంట్లో ఉంటూనే సోషల్ మీడియాలో మా కంపెని బిజినెస్ ప్రమోషన్ చేయటం ద్వారా డబ్బులు సంపాదించే అవకాశం. సెల్: 7670936559

NTK-317355

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట